

# శాంతినిలయం

దుర్గ, కైలాస్‌నాధ్‌గార్ల కుటుంబం కొంచెం పెద్ద కుటుంబమే. 5గురు కొడుకులు 4గురు కూతుళ్ళు. ఇద్దరబ్బాయిలకు పెళ్ళిళ్ళు కావటంవల్ల, ఇద్దరు కోడళ్ళు వచ్చారు. ఇద్దరమ్మాయిల పెళ్ళిళ్ళుఅయిఇద్దరు అల్లుళ్ళు వచ్చారు. మనుమలు, మనుమరాళ్ళ వరకు గూడా పెరిగిన కుటుంబం వాళ్ళది.

అల్లుళ్ళకి, కొడుకులకి గూడా సిటీ చుట్టు ప్రక్కన ఉద్యోగం. కావడం మూలాన, అంతా ఒక్కచోట సమిష్టిగా వుండసాగారు. పెద్దఇల్లొకటి అద్దెకు తీసుకొని ఎవరుపోర్షన్లో వారువున్నా వంటమాత్రం ఒకచోట జరుగుతుంది.

సంపాదించే వాళ్ళంతా వాళ్ళ జీతాలు వాళ్ళు ఎంత మొత్తం డబ్బు యివ్వగలరో ఆ మొత్తం కైలాస్‌నాధ్‌గారి చేతుల్లో పెట్టారు. అయనేమో ఇంటిఅద్దె, పనిమనుషుల జీతాలు వంటసరుకులకయ్యే మొత్తం, ఇతర చిల్లర మల్లర ఖర్చులు అకస్మాత్తుగా- అతిధులు దిగితే అయ్యే ఖర్చులు అని కొంత డబ్బు భార్యకిచ్చాడు. మొత్తంమీద కైలాస్‌గారి ఆధ్వర్యంలోని ఇల్లు నడపబడుతుంది. దుర్గ పెద్దబ్బాయి రవిచేత ఇంటి వస్తువులు తెప్పించి ఆ నెలంతా ఏ రోజు ఏ వంట చేయాలి తయారుచేసి పెద్ద కోడలు శారదకిస్తుంది. శారద వంటచేసి అందరికీ అన్నాలు పెడుతుంది.

పెద్దకూతురు డాక్టరుకాబట్టి ఇంట్లో ఎవరికి జబ్బు చేసినా ఆమె చూసుకుంటుంది. పెద్దల్లుడు నాగేష్ పిర్మాడిస్ట్రిబ్యూటరు. ఎంటర్‌టెయిన్‌మెంట్ గురించి అతడు చూచుకుంటాడు.

ఇట్లా ప్రతివాళ్ళు ఎవరికి వీలయింది ఎవరు ఏది చేయగలరో ఆయింటికోసం అది చేస్తూ వుంటారు.

ఇంటిపేరు 'శాంతి నిలయం' అనిపెట్టుకున్నారు. పిల్లలు ఆ పేరు మరీపాతగా వున్నదంటే ఇంకొకరు గొడవ చేయకండి ఇంటి పేరుకు మచ్చ వస్తుంది అంటే మిగతావాళ్ళు వూరుకున్నారు.

ఓ రోజు శారద, రవి ఏదో విషయంలో గొడవ పడూంటే అటువైపే వస్తోన్న శివాని "ఏమిటి రవీ!" లేవటంతోనే శారదతో ఏదో పేచీ పడ్తున్నారూ? అని అడిగింది.

"ఈ మధ్య శారద చిన్న చిన్న విషయాలకుగూడా పోట్లాట లేవదీస్తోందక్కా" అన్నాడు రవి. శివాని ఏదో అనబోతుంది అంతకన్నా ముందే శారద "పెద్ద వదినా! ఈ మధ్య మీ తమ్ముడుగారు అసలు విషయం లేకుండానే లేవదీస్తున్నారు" అంది. ఆమాటకు శివానితోబాటు రవిగూడ గట్టిగా నవ్వుతున్నారు. దుర్గ వచ్చింది. శివాని తల్లిని ఏదో ప్రశ్నించ బోతుంది. అంతకన్నాముందే దుర్గ "ఒరేయ్ రవీ! ఒసే శివానీ! మీ నాన్నగారు తిరుపతికి వెళ్ళి నాల్గురోజులు వుండి రావాలని అనుకుంటున్నాం. 'తిరుపతి' అని అనుకోవడమేగాని ఇంత వరకు పోలేకపోయాము మీ గొడవలు పడి" అంది దుర్గ.

"ఎప్పుడు వెళుతున్నారమ్మా!" కొండకి అడిగాడు రవి.

1, 3, 4, రోజులలో వెళ్లొచ్చు" అంది దుర్గ.

## బొమ్మ హేమాదేవి

"మీ కూడా నేనూ, లూసీ గూడా వస్తామమ్మా." అంది శివాని.

"ఊ అంది. ఆ అబ్బాయికి ఏమయినా పనులుండవచ్చు. నీ కయినా అటు హాస్పిటలు, ఇటు క్లినిక్కూ. ఎట్లా రాగలరు?" అంది దుర్గ.

"నీ కేమమ్మా మేము ఎట్లాగో సర్దుకుంటాం. 4, 5, రోజులేగా ఫరవాలేదు" అంది శివాని.

"తిరుపతి చూడాలని నేనూ, శారద గూడా చాలా రోజుల్నించి అనుకుంటున్నామమ్మా" అన్నాడు రవిగూడా.

ఈ పెద్దవాళ్ళు అందరు యాత్రకువెళితే ఇల్లు చూచుకోవడం ఎవరా అన్న ప్రశ్న వచ్చినప్పుడు రెండవ అమ్మాయి ఇందిర, రెండవ కోడలు శీను "4, 5, రోజులేగా మేం సంభాళించుకుంటాం" అన్నారు.

పైట విషయాలు రెండవఅబ్బాయి అరుణా రెండవ అల్లుడు అనంత్ సంభాళించుకుంటాం ఫరవాలేదు వెళ్ళరండి" అన్నారు.

ఇంట్లో వంట విషయాలు ఇందిర చూచుకుంటానని అనడంవల్ల ఆమెతో దుర్గ. "ఓసే ఇందిరా! ఇంటికి ఎవరయినా వస్తే ఇంట్లో పెద్దవాళ్ళు ఎవరూ లేరని కాఫీఅయినా యివ్వకుండా పంపించేవు. వీలయితే టిఫిను కూడా పెట్టి అతిధులు వచ్చినందుకు మర్యాద చక్కగా జరిగినట్టు వుంటుంది" అంది.

చూస్తావుగా అమ్మా!నువ్వు చేసినన్ని మర్యాదలు చేస్తాము" అంది ఇందిర.

"అలా అని విందులు, భోజనాలుపెట్టేవు. వింటున్నావే?"

"అబ్బ! ఆ కాస్త గూడా తెలియదాఅమ్మా నువ్వు మరీనూ..." అని చిన్న విధానంలో విసుక్కుంది ఇందిర. తర్వాత అరు

ణతో "నువ్వు కొంచెం వాళ్ళదగ్గర పెట్టుకుని వుండరా. బయటకు వెళితే వో ధరకేదో తెస్తుంటావు జాగ్రత్త." అంది దుర్గ.

"అలా జరగకుండా నేను చూసుకుంటాలే అత్తయ్యా అంది. మీనా ఇన్ని అంప కాల తర్వాత గాని పెద్దవాళ్ళు ఆరుగురు తిరుపతి ప్రయాణం కట్టలేక పోయారు.

ట్రెయిన్ ప్రయాణం ఎంతో సుఖంగా సాగింది. కంపార్టుమెంటులో శివానికి ఓ పేషెంట్ కూడా దొరికింది. "తనకు బొత్తిగా ఏ విషయం గుర్తుండకుండాపోయి చాలా వరకు బాధలు పడాల్సివస్తూంది" అని దుర్గతో తోటి ప్రయాణీకురాలు చెప్పినప్పుడు దుర్గ "మా అమ్మాయి డాక్టరేనండీ దాని హస్తవాసిగూడా మంచిది. ఏదయినా మందుగూడా ఇస్తుంది, అని శివానికి తోటి ప్రయాణీకురాలి అవస్థగురించి చెప్పి ఆమె కేదయినా మందు పేరు రాసివ్వాలి అని కూడా అంది. శివాని ఆ ప్రయాణీకురాలిని ఎంతో ఇదిగా "ఏమండీ ఆలా మీకు ఎప్పటినుంచి జరుగుతుందండీ?" అని అడిగితే ఆ ప్రయాణీకురాలు "ఏది ఎప్పటినుంచి?" అంది. అప్పటికిఅంతా మరిచిపోయి. కైలాస్ నాధ్ గారు, రవి, యోగి ఒక్కటే నవ్వటం............

తిరుమలకు వెళుతున్నప్పుడు కొండల అందాన్ని ఎంతగానో ఎంజాయి చేశారు, భగవంతుని దర్శనం కోసం కొంచెం ఇబ్బంది కలిగినా శ్రీ నివాసునిమూర్తి కనిపించానిల మాత్రంమనస్సుకి అనిర్వచనీయమైనఆనందం మనస్సుపొంగి వాళ్ళందరి కళ్ళనుంచి నీళ్ళు కారిపోయాయి వాళ్ళకు తెలియదు భగవంతుడంటే తమకంత భక్తివుందని.

తిరుగు ప్రయాణంలో ఈ విషయం నలుగులో నలుగురు చెప్పకున్నారు గూడా—

కొండమీద రెండు రోజులుంటే ఉన్నట్లు అనిపించ లేదు, ఇంకా నాలుగురోజులుంటే బాగుండేది అనిపించింది. కాని ఉద్యోగంలో ముడిపడ్డ వాళ్ళాయె. పైగా రిటర్న్ టికెట్స్ గూడా తీసుకోవడం వల్ల అన్న ప్రకారంగానే ఇంటికి తిరిగి వచ్చేశారు.

వీళ్ళు ఇల్లు చేరుకోగానే ఇంటి వాళ్ళంతా హాల్లోకి చేరుకొని ప్రయాణపు విశేషాలు గురించి అప్పడే అక్కడ అడగడం ఆరంభించేశారు.

"ఇప్పుడప్పుడే ఆ విషయాలు వద్దు, స్నానాలు, భోజనాలు తర్వాత అయినా మాట్లాడుకోవచ్చు." అని అందరూ కనిపించి అరుణ్ కనిపించకపోతే "అరుణ్ ఎక్కడా?" అని అడిగింది దుర్గ.

"దుర్గా! లోపలకి పద, రాగానే అందరూ కనిపించాలంటే ఎట్లాపదవోయ్‌పద" అన్నారు. కైలాస్‌నాధ్‌గారు "వొనమ్మా ముందుస్నానం. భోజనం. తర్వాత అన్ని విశేషాలు" అంది ఇందిర.

స్నానాల తర్వాత ప్రయాణం చేసివచ్చిన వారు భోజనానికి కూర్చున్నారు.

శివానికి రైలులో తటస్థపడ్డ పేషెంట్ గురించి చెప్పడం ఆరంభం చేయనే చేసింది. అక్కడ వున్నవాళ్ళంతా గొల్లుమని నవ్వటం గూడా అయిపోగానే "అరుణ్ ఎక్కడా?" మళ్ళీ అడిగింది దుర్గ.

"తన గదిలో వున్నాడు" అంది ఇందిర.

దుర్గ ఏదో అనబోయింది. ఇదిగాక ఆనంద్ "అత్తయ్య తాళ్ళపల్లివారు మనకు స్నేహితులా, బంధువులా?" అడిగాడుదుర్గని. స్నేహితులనుగూడా ఈ కుటుంబంవారు వరుసలకు పిల్చుకుంటారు, కాబట్టి.

"అదేమిటి నాయనా! వాళ్ళు మనకు చాలా దగ్గరి బంధువులు. ఎంతకాలమైందో వాళ్ళు మనింటికి రాక...వాళ్ళనించి ఏమైనా ఉత్తరంగాని వచ్చిందా. ఉత్తరం రాకగూడా చాలా


Phone No : 3436

# Balusu Anandu & Others

**PADDY & RICE MERCHANTS**

***WHARF ROAD KAKINADA-1***

( ANDHRA PRADESH )



## బలుసు ఆనందు అండ్ అదర్సు

ధాన్యం, బియ్యం వ్యాపారం

వార్ఫ్ రోడ్, కాకినాడ - 1

కాల మయింది. పిల్లలంతా చిన్నగా ఉన్నప్పుడు-ఎన్నిసార్లు వాళ్ళింటికి వెళ్ళడం జరిగింది. అప్పుడువాళ్ళు పూటకు రకంగా — విందుచేసి పెట్టేవాళ్ళు. వాళ్ళ ఆదరణను, ఆప్యాయతను ఎంతకాలం గడిచినా మరిచిపోలేము" అంది దుర్గ.

ఉన్నట్టుండి వాతావరణం అంతా నిశ్శబ్దంగా తయారైతే "ఏం జరిగింది! వాళ్ళుగాని మనింటికి వచ్చారా?" అడిగారు కైలాస్‌నాథ్ గారు.

"ఔను నాన్నా!" అంది ఇందిర.

"అరరె...సమయానికి మనం లేకపోయామే!" అని బాధపడింది దుర్గ.

"అప్పుడే బాధపడితే ఎలా?" అని "మళ్ళీ ఏమైనా మర్యాదలు చేసారా? ఇందిరా!" అడిగారు కైలాస్‌నాథ్‌గారు.

"చేసాం నాన్నా! మంచి మంచి టిఫిన్లు చేసిపెట్టాం" అంది ఇందిర. ఎవరో కిసుక్కున నవ్విన చప్పుడు వినిపించగానే—

"ఎన్నిరోజులు టిఫిన్లు చేసిపెట్టావు?" కైలాస్‌నాథ్‌గారు అడిగారు.

"వాళ్ళు రెండురోజులే వున్నారు నాన్నా! ఆ రెండు రోజులుకూడా మంచి మంచి టిఫిన్లు చేసిపెట్టాం" అంది.


"భోజనం ఎందుకు చేసిపెట్టలేదు?" దుర్గ కంఠం ఎంతో దైన్యంగా వుంది.

"విందులు, భోజనాలు మళ్ళీ, వద్దన్నారు కదమ్మా" అని మళ్ళీ.

"మేమంతాగూడా ఆ రెండురోజులు టిఫిన్లు తిన్నాం. ఇంట్లో అందరూ ఒకటే పోరు. అన్నం వండమని ... వాళ్ళకు టిఫిన్లు పెట్టి మనం అన్నం ఎట్లా తినగలం అంటే నా నామీదికి అంతా పోట్లాటకి వచ్చారు. అనంతాచారి నిన్న హోటల్‌కివెళ్ళి ఒక్కడే అన్నం తిని వచ్చాడు" అంది ఏడుపుముఖంతో ఇందిర.

"పెళ్ళెంది...ఇంకో ఏడాదో-రెండేళ్ళోపోతే ఓ పాపకి తల్లివయ్యే వయస్సుకొచ్చావే. కాని ఏం లాభం! 'ఛీ ఛీ' చాలా చెడ్డవిధానంలో విసుక్కుంది దుర్గ.

"13ఏళ్ళకి పెళ్ళిచేస్తే 15ఏళ్ళకి పిల్లల తల్లికావచ్చు. అంతమాత్రాన బుద్ధి పరిపక్వం ఔతుందా దుర్గా" జాలివేసింది. ఇందిర వైపు ఎంతో జాలిగా చూస్తూ అన్నాడు కైలాస్‌నాథ్ గారు. దుర్గ సమాధానం ఇవ్వలేదు. కారణం ఏదైనా, ఇందిర పెళ్ళి గురించి భర్తకు ఆతురత పెట్టింది. దుర్గకి...



భోజనాలు అయిపోయి, అంతా హాల్లో కూర్చుని, ఇంకా అరుణ్ కనిపించకపోతే— "అరుణ్ గదిలోనే ఉన్నాడా?" అంది దుర్గ వీణతో... "ఉన్నాడండి అత్తయ్యా" అంది వెంటనే వీణ.

"మరింకా బైటకెందుకు రాడూ. అరుణ్ ఒరేయ్ అరుణ్!" అని పిల్చింది దుర్గ... కొంచెంసేపటికి అరుణ్ గది బైటకు హాల్లోకి కూడా వచ్చాడు. అయితే తలకిందికి వంచుకున్నాడు. ఎడంవైపు బుగ్గబాగా పొంగిపోయి వుంది. అది కనిపించగానే దుర్గ హడలిపోయి ఏమైందీ నాన్నా!" అడిగింది.

"ఏదో వెధవవేషం వేసిఉంటాడు" కైలాస్‌నాథ్‌గారన్నారు. దుర్గ ఆ మాటలేం పట్టించుకోకుండా కూచున్న దగ్గర్నుంచి లేచి కొడుకు దగ్గరకు వెళ్ళి "ఏమైందిరా?" మళ్ళీ అడిగింది

"దెబ్బ తగిలింది" అని వూరుకున్నాడు అరుణ్. వీణ మరీ మౌనంగా ఉండిపోయింది. ఇంక వీణ మాట్లాడ్డంలేదు.

"ఏమైందో చెప్పవేంరా" అని మళ్ళీదుర్గ అడిగినప్పుడు అందరికన్నా చిన్నబ్బాయి కృష్ణుడు.

"నిన్న వీణవదిన అరుణ్‌అన్నయ్య నడిచి వెళ్ళక, బస్‌లో వెళ్ళారమ్మా" అన్నాడు.

"ఊఁ.బతే" దుర్గ అంది.

"బస్‌లో మరీ రష్‌గా వుందట. చాలామంది ఆడవాళ్ళుకూడా నిల్చుని ప్రయాణం చేస్తున్నారట."

ఉన్నట్టుండి ఒకమ్మాయి-అన్నయ్యని... చెంపమీదినుంచి గట్టిగా ఈడ్చి కొట్టిందట.

"ఎందుకు కొట్టిందిరా?" అరుణ అడిగింది దుర్గ.

"వాడేం చెప్పగలడు? నన్నడుగు చెప్తాను" కైలాసనాథగారికిగానీ ...

"నేను మీగురించి కాదండీ - వాడిగురించి అడుగుతున్నాను" అంది దుర్గ...పిల్లలంతా నవ్వాపుకున్న చప్పుడై ఆగిపోయింది.

"ఆ అమ్మాయి తొడని, చెయ్యిని అరుణ్ గిల్లాడట" కృష్ణుడు అన్నాడు — "ఛీ-ఛీ-" అన్నాడు వెంటనే అరుణ్.

"మరి ఆ అమ్మాయి నిన్నెందుకు కొట్టింది రా?" కైలాస్‌నాథ్‌గారన్నారు.

"ఆ అమ్మాయి తొడని వీణ గిల్లింది" అరుణ్ చెప్పాడు. తిరుపతి ప్రయాణం చేసి వచ్చిన వనంతా, ఆశ్చర్యకరమైన ముఖాలతో వీణవైపు చూస్తూ ఉండిపోయారు...కాస్సేపటి తర్వాత-కైలాసనథ్‌గారు-"నిన్నెందుకు గిల్లారమ్మా?" అడిగారు వీణని.

"బస్‌లు ఎక్కడం అలస్యం...అదేపనిగా ఆడపిల్లల్ని చూస్తుంటారు మామయ్యా! తొడపైకి ప్రాకువేసుకున్న ఆ అమ్మాయి తొడ లని, నేను గిల్లకపోతే-ఆయనే గిల్లేవారు..." అని వీణ ఉన్న పళంగా లోపలికి వెళ్ళిపోయింది.

తన కోడలి బాధను దుర్గ, కొడుకు బలహీనతని కైలాస్‌నాథ్‌గారు అర్థం చేసుకోవడమేగాక, అవి రెండు ఎంత సహజమైనవో తెలిసిఉండడంవల్ల కాబోలు మౌనంగానే ఉండిపోయారు. కొంచెంసేపటి నిశ్శబ్దం తర్వాత-శారద - దుర్గతో - తెల్లవారిటికి ఏం కూరలు కావాలో చెప్పింది. దుర్గ రవిని పిల్చి ఏదో చెప్పింది. కైలాస్‌నాథ్‌గారు, శివాని- ఇంకేదో మాటల్లో పడిపోయారు. 'శాంతి నిలయం'లో మళ్ళీ మామూలు వాతావరణం ఏర్పడిపోయింది.



# శశిరేఖ

సంజీవదేవ్

బావకు,

శశి వ్రాయునది. నీ సుదీర్ఘ లేఖ అందింది. సంతోషం. ఉత్తరాల్లో నమస్కారాలు అని వ్రాయటోకు అన్నావు. అందుకే నమస్కారాలు తెలపటం లేదు ఈ ఉత్తరంలో.

నీవు చాలా పెద్ద ఉత్తరం వ్రాశావు. కాని నేను నీకు అంత పెద్ద ప్రత్యుత్తరం వ్రాయలేనేమో అని సందేహం. వ్రాయటం ప్రారంభిస్తాను: ఎక్కడ ఆగిపోతే అక్కడితో ముగిస్తాను. పెద్ద ఉత్తరానికి పెద్ద ప్రత్యుత్తరం వ్రాయాలనే నియమం ఏముంది కనుక?

నీవు మంచి ఇంగ్లీషు వ్రాయగలవు: నిజానికి నీ ఉత్తరాలు తెలుగులోకంటే ఇంగ్లీషులోనే ఎక్కువ మనోరంజకంగా వుంటాయి. మరి నా ఉత్తరాలు ఇంగ్లీషులోకంటే తెలుగులోనే ఎక్కువ రసవంతంగా వుంటాయి. అందుకే నేను తెలుగులో వ్రాస్తాను. నీవు ఇంగ్లీషులోనే వ్రాయి. ఎప్పుడైనా నేను ఇంగ్లీషులో వ్రాస్తేను, నీవు ఎప్పుడైనా తెలుగులో వ్రాయి.

బావా, నీవు వ్రాసే ఉత్తరాలన్నీ అక్కయ్యకు చూపించి మరీ పోస్టుచేయి, లేకపోతే అక్కయ్యకు నీమీదా నామీదా కూడ కోపం వస్తుంది. ఆమె కోపాన్ని నీవు భరించగలవేమోగాని నేను భరించలేను. ఆమె కోపానికి నీవు నవ్వుతూ ఆమెకు సమాధానం చెప్పటం నేర్చుకొన్నావు. కాని నేను మాత్రం ఆమె కోపానికి కోపంతోనే సమాధానం చెప్తాను. నేను వ్రాస్తున్న ఈ వాక్యాలను చదివి అక్కయ్య నవ్వుకుంటుందో కోపగించుకుంటుందో అనూహ్యం.

ఇక్కడ అమ్మ అంటూంది నీ పాఠ్యపుస్తకాలు చదవటం తగ్గించి బావకు ఉత్తరాలు వ్రాయటంలోనే నీ సమయమంతా వెచ్చిస్తున్నావని. అందుకు నా సమాధానం ఏమిటో తెలుసా బావా? ఉత్తరాలు వ్రాయటంకూడ విద్యార్జనమే అని. అందుకు అమ్మ నవ్వుతుందేకాని కోపపడదు. అమ్మకు నా మీద, అక్కయ్యమీద ఎంత ప్రేమో నీ మీద అంత ఆదరాభిమానాలు. అందుకు కారణం, నీలోని అనేక మంచిగుణాలు. ఆ మంచిగుణాలు ఏమిటో నాద్వారా వినాలనినీకుంటుందని నాకు తెలుసు. కాని వాటన్నిటి లిస్టు నేనిక్కడ వ్రాయలేను. ఇంగ్లీషులో Negative Approach అంటారు చూడు. ఆ విధానాన్ని మాత్రం అవలంబించగలను. అంటే, నీలో వున్న మంచిగుణాలను కాక నీలో లేని చెడగుణాలను చెప్పగలను. ఈ గొడవంతా ఈ ఉత్తరంలో వద్దులే. మరోసారి చూద్దాం ఆ విషయం.

ఇక నీ ఉత్తరంలోని సంగతి. ఈ తడవ నీవు నీ ఉత్తరానికి ఉపయోగించిన కాయితం, దానికి మాచ్ అయ్యే కవరు, కవరుకు అంటించిన ప్రత్యేక తపాలాబిళ్ళ ఎంతో కమనీయంగా వున్నాయి. ఈ మాటలకు అర్థం ఆ ఉత్తరంలో నీవు వ్రాసిన సంగతులు బాగుండలేదని అర్థంకాదుసుమా! రుచికరమైన పానీయాన్ని త్రాగి ఆ పానీయం వున్న పాత్ర చాలా అందంగా వున్నదని ప్రశంసిస్తే ఆ పానీయం అంతగా బాగాలేదని ధ్వని వచ్చే అవకాశం వుంది. ఒక రసమయ చిత్రాన్ని చూచి దాని ఫ్రేం చాలా సుందరంగా వున్నదన్నా అదే ప్రమాదం రావచ్చు. కాని, నీ ఉత్తరం విషయంలో ఇది వర్తించదు. మర చాను, నిన్నకాక మొన్న ఒక యువకవి తన నవ కవితా గ్రంథాన్ని నాకు బహూకరించటానికి వచ్చాడు. నేను పుస్తకాన్నిచూచి దాని 'గెటప్'ను ఎంతో మెచ్చుకొన్నాను. అందుకా కవి ముఖం చిట్లించుకొన్నాడు' ఉలికిపడకోకు, నీ ఉత్తరం అటువంటిది కాదులే బావా!

సౌందర్యతత్వం లేక రసతత్వం (Aestheties) మీద నీవు వ్రాస్తున్న గ్రంథం ఎంతవరకు వచ్చింది? ఆ విషయం మీద నేనుకూడా కొంత అధ్యయనం చేశాను. కాని దాన్ని గురించిన నా జ్ఞానం మిడి మిడి మాత్రమే. అసలు భారతీయ రసతత్వానికీ పాశ్చాత్య రసతత్వానికీ భేదం ఎక్కడా అని గవేషణ చేసి చూస్తున్నాను: ఇంకా ఇంత వరకు నాకు ఆ విషయంలో పూర్తి అవగాహన కాలేదు. ఒకప్పుడు నీవు చెప్పినట్లు గుర్తు. భారతీయ రసతత్వం ఆధునికంగా వికసించలేదనీ, ప్రాచీనకాలంలోనే దాని పరిణతి ఆగిపోయిందనీ, పాశ్చాత్య రసతత్వం ఆ విధంగా కాక ఆధునికంగా కూడ అభివృద్ధి చెందిందనీ. నేను చదివి తెలుసుకొన్నంత వరకు ఆధునిక పాశ్చాత్యరసతత్వం ఆధునిక మనోవిజ్ఞానంతో సంలగ్నమై వున్నది. మాకు ఎం. ఏ లో ఈ విషయాలను గురించి తగినంతగా చెప్పరు. ఎం. ఏ.లో ఇంగ్లీషు సాహిత్యం తీసుకొన్నాను పేరేకాని, ఇది చదివినందువల్ల కలగాలసినంత సాహిత్య పరిజ్ఞానం కలగదు. ఎవరో అన్నట్లు విశ్వవిద్యాలయాన్ని వదలిన తరువాతకాని నిజమైన విద్య అబ్బదు. ఏమిటో బావా, తెలిసీ తెలియని మాటలు అనేకం అంటున్నాను. వాటన్నిటినీ నీవు గణ్యంగా తీసుకోవద్దు.

నేటి ఆంతరిక జీవితం, బాహ్య జీవితం వ్యావహారిక జీవితం అన్నీ కూడ మనోవిజ్ఞానంమీద ఆధారపడి వున్నాయి. తనను గురించి తాను తెలుసుకోవాలన్నా, ఇతరులను గురించి తాను తెలుసుకోవాలన్నా మనోవిజ్ఞాన పరిచయం అవసరం. దాన్ని గురించి కూడా కొంత అధ్యయనం చేస్తున్నాను. మనోవిజ్ఞానంలోని మనోవిశ్లేషణ (paychoana lyais) నాకు చాలా ఇష్టం. సిగ్మండ్ ఫ్రాయిడ్ సెక్సు సిద్ధాంతాలను, డాక్టర్ జూంగ్ (dr. j. ng) ధార్మిక సిద్ధాంతాలను చాలాచదివేను. చదివినదంతా అర్థం అయిందనిచెప్పటమూఅసత్యమవుతుంది. చదివినదంతా అర్థం కాలేదని చెప్పటమూ అసత్యమవుతుంది. కనుక నా కెంత వరకు అది బోధ పడిందో నీవే ఊహించుకో బావా!

నాకు స్వప్నాలంటే భలే ఇష్టం. కొందరికి సంతోష దాయకమైన స్వప్నాలుమాత్రమే ఇష్టం. నాకు సంతోషదాయకమైనస్వప్నాలు, భయంకరమైన స్వప్నాలు కూడ ఇష్టం. స్వప్న జగత్తును గురించి ఫ్రాయిడ్, జూంగ్ రచించిన సాహిత్యాన్ని చాలావరకు చదివి అవగాహన చేసుకొన్నాను. నాకు స్వప్నంలో పూవులు కనిపిస్తే ఎంతసంతోషమో!పాములు

కనిపించినా అంత సంతోషం నాకొకసారి ఒక సుదీర్ఘమైన స్వప్నం అంటే ఒక పది నిమిషాలకి మించి ఎక్కువ వుండదు ఆ పది నిమిషాల స్వప్నంలోనే ఎన్నో నెలల జీవితం గడచినట్లు గోచరించవచ్చు

నా సుదీర్ఘ స్వప్నం సంగతి చెపుతాను విను. నాకు చాలా జబ్బుచేసి నేను మంచంలో బాధ పడుతూ చాలా రోజులు గడిపినట్లు. నీవు డాక్టరుగా నాకు చికిత్స చేస్తున్నట్లు. నీవు నాకు బావ కాక అన్నగా అట్టే నన్ను నేను అన్నా అని పిలుస్తున్నట్లు. అక్కను వదినా అని పిలుస్తున్నట్లు. చిత్రాతి చిత్రాలైన స్వప్నంలో చాలా రోజులు చికిత్సపొంది నా కూడ స్వప్నం లోని నా వ్యాధి నివారణ కాక నేను మరణి స్తున్నట్లు తటించింది. నాకు బాధ అనిపించలేదు. అందరిలో నేను మరణిస్తున్నానని చెప్పి మర ణించాను. స్వప్నంలో మరణించాటమే ఆల స్యం. స్వప్న భంగమై కన్ను తెరచాను. నా నవ జగత్తు ప్రత్యక్షత!

సరే, నీకు ఈ మనో విజ్ఞానపు బోధ అంతా వ్రాసి విసుగు కలిగించి వుంటాను. నావన్నీ చాలా బూర్జువా భావాలుగా నీకు తడతాయి. నేను కాదనను. అంగీకరిస్తాను నాకు బూర్జువా భావాలన్నీ నచ్చవు కొన్ని మాత్రమే నచ్చు తాయి. అదే విధంగా కార్మిక భావాలుకూడ.

ఎందుకు! బావా నీ ఉత్తరాలో నా వివాహాన్ని గురించి చాలా శ్రద్ధగా వ్రాస్తుంటావు. నీ మర దలు అవివాహితగా వున్నదంటే నీకు చిన్న తనంగా వున్నదా? పుట్టిన ప్రతిస్త్రీ, ప్రతిపురు షుడూ పెళ్ళి చేసుకు తీరాలా? వివాహ జీవి తంలో నెప్పు చాలా ముఖ్యమైన విషయం సందేహం లేదు. జీవితంలో నెప్పు చాలా ఆనంద దాయక విషయమని వింటుంటాను కాని కొందరనడం వినటంతే ప్రేమ ఎక్కువ ఆనందానుభవం lust కన్నా love గొప్పదని నేను చదివిన దాన్నిబట్టి విన్న దాన్నిబట్టి తెలుసుకున్నదేమం టే కామం శరీ రానికి చెందిందనీ ప్రేమ మానసానికి చెందిం దనీ. కాని ఫ్రాయిడ్ సిద్ధాంతం ప్రకారం ప్రేమ అనేది కూడ ఒక విధమైన కామ వికా రమే అని ఏమిటో ఈ విషయాలన్నీ పెద్ద గజి బిజి.

నేను అసలు జీవితంలో వివాహం చేసుకో నని అనగలను నేను మనుషులను మాత్రమే ప్రేమించను ఇంకా ఎన్నిటినో ప్రేమిస్తాను. పూవులను ప్రేమిస్తాను, ఇతరులను ప్రేమి స్తాను, కొండలను ప్రేమిస్తాను, లోయలను ప్రేమిస్తాను, సెలయేళ్ళను ప్రేమిస్తాను. ఇం ద్ర ధ ను స్సు ను ప్రే మి స్తా ను. కవితను, సంగీతాన్ని, చిత్రాలను, శిల్పాలను నాటకాన్ని, నర్తనను, దళిత వర్గానికి, కుష్ఠు రోగులకు, దీన దరిద్రులకు సేవ చేయటాన్ని ప్రేమిస్తాను. ఈ విధంగా నేను ప్రేమించేవి ఈ విశాల విశ్వంలో ఎన్నో వున్నాయి నా ప్రేమకు క్షితిజ రేఖలు లేవు. అది అనంత మైనది.

ఏమిటీ నవ్వుతున్నావా? ప్రవక్తలాగా ప్రవచిస్తున్నాననీ? సరే వాటన్నిటినీ అంత టితో ఆపుదాం. రాజస్థాన్ ఎడారులలో సంచ రించి రావాలన్నావు. ఎప్పుడు చేస్తావు ఆ పని? పచ్చని పచ్చిక బయళ్ళలో విహరించ టానికి ఎక్కువమంది అభిలషిస్తే ఎందుకు? ఎడారులలో విహరించటానికి కొద్దిమంది అభి లషిస్తారు. నీవు ఆ కొద్దిమందిలో వాడివి అయినందుకు సంతోషం.

అక్కను చూ బుద్ధి అవుతూంది. మీ ఉభ యులూ ఇక్కడికి రాని పక్షంలో సెలవుల్లో నేనూ, అమ్మా మీ వూరుకు వస్తాము. మీ ఉభ యులకూ నా జ్ఞాపకాలు.

I live in light
In me lives Delight

మరదలు.

శశి


రిపబ్లిక్ డే శుభాకాంక్షలతో

రాజశ్రీ నావెల్టి స్టోర్సు

శివాలయం వీధి — విజయవాడ - 1

ప్రో॥ మద్దాలి సుబ్బారావు

శ్యామలా గోల్డు ఆభరణములు అమ్మబడును

అన్నిరకముల ఫ్యాన్సీ సామానులు సగసమైన ధరలకు అమ్మబడును.



ఫోను ; 77823
74435

గ్రామ్సు : రవిస్టీల్

రిపబ్లిక్ డే శుభాకాంక్షలతో

రవి స్టీలు ట్రేడర్సు

మంజ్జివారి వీధి : విజయవాడ - 1